## మానవాళికి మహోన్నత సందేశాలందించిన

# శాంతి దూత ఏసుక్రీస్తు

### చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్







**చీరాల, డిసెంబర్ 24,పెన్ పవర్**

కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం వంటి మహోన్నత సందేశాల ను, మానవాళి కి అందించిన దైవ స్వరూపులు, శాంతి దూ త క్రీస్తు అని, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహ న్ అన్నారు.చీరాల మున్సిపల్ పరిధిలోని, 7వ వార్డులో పేర్లి బుజ్జిరాజు ఆధ్వర్యంలో,ఘనం గా జరిగిన సెమీ క్రిస్మస్ వేడు కల్లో, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ పాల్గొ ని, ప్రజలందరికీ క్రిస్మస్ శుభా కాంక్షలు తెలియజేశారు. సుమారు 300 మందికి చీరలు పంపిణీ చేశారు. క్రిస్మస్ కేక్ కటింగ్, క్యాండిల్ సర్వీస్ కార్య క్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. తొలుత ముఖ్యఅ తిథిగా విచ్చేసిన, మాజీ ఎమ్మె ల్యే ఆమంచి కృష్ణమోహన్ కు, నిర్వాహకులు సాదర స్వాగ తం పలికి, అత్యంత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తులసి, విజయ్, జనార్ధన్, రవి, మేరీగ ఇసాక్, ఏడో వార్డు లోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన..మాజీ మంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 24**

రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తి పాటి పుల్లారావు ఆకాంక్షించారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్ర ప్రజలకు, క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలన్నారు. ప్రేమ, క్షమ, కరుణతో క్రీస్తు మా ర్గంలో నడవాలని క్రిస్మస్ శుభాలు అందరికీ అందాలని ఆకాంక్షించారు.

## ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

### చీరాల ఎమ్మెల్యే యం.యం.కొండయ్య



**చీరాల, డిసెంబర్ 24,పెన్ పవర్**

ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే, ఏకైక పండుగ క్రిస్మస్ అని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య(యం.యం. కొండ య్య)అన్నారు. ఏసుప్రభువు జన్మించిన రోజున, క్రిస్మస్ పం డుగ జరుపుకుంటారని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మ నందరిపై ఉండాలని ఆకాంక్షిం చారు. తోటవారిపాలెం గ్రామం నందు, యెరిచర్ల స్వామి దాస్ నిర్వహించిన, గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు తినిపించారు.అలాగే చీరాల మండలం ఈపూరుపా లెంహరిజన వాడనందు, అత్యం త ఘనంగా నిర్వహించిన గ్రాం డ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న, ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడు తూ, క్రీస్తు చూపించిన మార్గం అనుసరణీయమని, ప్రతి ఒక్క రూ జాలి, దయ, ప్రేమ కలిగి ఉండాలని, క్రీస్తు మార్గంలోని ప్రశాంతతను కొనియాడారు. ప్రజలందరికీ క్రిష్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆ యా కార్యక్రమాలలో తెలుగు దేశం, జనసేన,బిజెపి నాయకు లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన బాపట్ల జిల్లా విద్యార్థులు



**చీరాల, డిసెంబర్ 24,పెన్ పవర్**

వినియోగదారుల దినో త్సవం 2024ను పురస్కరించు కుని రాష్ట్రస్థాయిలో కళాశాల, పాఠశాల విద్యార్థులకు నిర్వ హించిన, వ్యాసరచన, వక్తృ త్వ పోటీలలో, ఇద్దరు బాపట్ల జిల్లా విద్యార్థులు, సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తెచ్చారు. కళాశాల విభాగంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, చీరాల కు చెందిన ఐ.ఈశ్వరి, వ్యాసరచనలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించగా, పాఠశాల విభాగంలో జె.పంగు లూరు మండలం కొండమంజులూరు ఎస్ ఆర్ జె ఆర్ వై హై స్కూల్ కి చెందిన కె.జాన్ బాబు తృతీయ స్థానం లో నిలిచారు. విజేతలైన ఈ విద్యార్థులు తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని, రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనో హర్ చేతుల మీదుగా నగదు బహుమతిని, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విజేతలైన విద్యార్థులను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎర్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం, జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ అధికారి విలియమ్స్, జిల్లా సైన్స్ అధి కారి మహమ్మద్ సాదిక్ అభి నందించారు.

## చీరాల సెయింట్ ఆన్స్‌లో మోడలింగ్ ఆఫ్ మెకానికల్ సర్కులేటరి సపోర్ట్ సిస్టమ్స్ ఫర్ ది హ్యూమన్ బాడి పై గెస్ట్ లెక్చర్




**చీరాల, డిసెంబర్ 24,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నా లజీ మెకానికల్ ఇంజినీ రింగ్ విద్యార్థులకు, మోడలింగ్ ఆఫ్ మెకానికల్ సర్కులేటరి సపోర్ట్ సిస్టమ్స్ ఫర్ ది హ్యూ మన్ బాడి పై గెస్ట్ లెక్చర్ నిర్వ హించినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కర స్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తంగా తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ డిపా ర్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో, మో డలింగ్ ఆఫ్ మెకానికల్ సర్కు లేటరి సపోర్ట్ సిస్టమ్స్ ఫర్ ది హ్యూమన్ బాడి పై, గెస్ట్ లెక్చ ర్ నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీశ్ బాబు తెలిపారు. ఈ గెస్ట్ లెక్చ ర్ కు, డాక్టర్ ప్రసాద్ పట్నాయ క్ బి.యస్.వి ప్రొఫెసర్, అప్లైడ్ మెకానిక్స్ అండ్ బయో మెడిక ల్ ఇంజినీరింగ్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, చెన్నై ముఖ్య అతిథిగా విచ్చేసి నట్లు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మి తులసి చావలి తెలిపారు. డాక్టర్ ప్రసాద్ పట్నాయక్ బి.యస్.వి.మాట్లాడుతూ, హృదయం ఒక డబల్ పంపు అని, దానిలో ఉండే డిజైన్ అం తా, మెకానికల్ ఇంజినీరింగ్ ప్రతిభా పాటవాలకు, సంబం ధించిన అంశమని స్పష్టం చేశా రు. ఈ రకమైన ఎల్.వి.ఎ.ఓ. మార్పిడి, ఒక కోటి రూపాయ ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. మానవ హృదయం మెకానికల్ వాల్వు డిజైన్, పం పు డిజైన్లతో కూడి ఉంటుంద ని తెలిపారు. ఈ గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నందు, మోడలింగ్ ఆఫ్ మెకానికల్ సర్కులేటరి స పోర్ట్ సిస్టమ్స్ ఫర్ ది హ్యూమ న్ బాడి అనే అంశంపై, డాక్టర్ ప్రసాద్ పట్నాయక్ బి.యస్.వి అవగాహన కల్పించారని,మెకా నికల్ ఇంజినీరింగ్ విభాగాధి పతి తెలిపారు. నేడు భారత దేశంలో బయో మెడికల్ పరిక రాలకు, డిజైన్స్కు,బయో మెడి కల్ రంగంలో శిక్షణ పొందిన వారికి, ఎంతో డిమాండ్ ఉంద ని తెలిపారు. గెస్ట్ లెక్చర్ కు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు, బి.టెక్ రెండవ మరియు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు.

## లత హాస్పిటల్ సేవలు చీరాల ప్రజలకు ఓ వరం

### సేవా మూర్తి డాక్టర్ జి. రాజ్ కుమార్‌కి ఆత్మీయ ఘన సన్మానం



**చీరాల, డిసెంబర్ 24,పెన్ పవర్**

పేద మధ్య తరగతి ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా, అత్యద్భుతమైన అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులు వైద్య సిబ్బందితో, మెరుగైన వైద్య సేవలందిస్తూ, చీరాల ఒంగోలు ప్రధాన రహ దారిలో, సిపాయిపేట వద్ద ఉ న్న, లత హాస్పిటల్ ప్రజలకు వరంగా మారిందని, పలువురు వక్తలు ప్రశంసిస్తూ, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రా జ్ కుమార్ ను అభినందించా రు. సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా, అత్యంత ఘనంగా, లత హాస్పిటల్ మేనేజింగ్ డైరె క్టర్, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి.రాజ్ కు మార్ కు, ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలు వురు వక్తలు మాట్లాడుతూ, అరుదైన ఎన్నో వ్యాధులకు సైతం, విజయవంతంగా చికి త్స చేసి, చిన్నపిల్లల వైద్య దేవునిగా డాక్టర్ రాజ్ కుమార్ మంచి పేరు తెచ్చుకున్నారని, ప్రముఖ జనరల్ అండ్ షుగర్ వ్యాధి నిపుణులు, అత్యంత అనుభవజ్ఞులైన డాక్టర్ కె.శేఖ ర్, ఇతర వైద్య బృందం, సిబ్బం ది అందించే సేవలు, నిజంగా ప్రశంసనీయమే కాకుండా,స్ఫూ ర్తిదాయకమన్నారు. వ్యాధుల పేరిట భయపెట్టి,ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడమే ధ్యేయంగా, పలు కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్న ఈ కాలంలో, వ్యాపార దృక్పథం తో కాకుండా, సామాజిక సేవా దృక్పథంతో, అందరికీ అందు బాటులో వైద్య సేవలు అందిం చటం, నిజంగా చీరాల పరిసర ప్రాంతప్రజలకు దక్కినఅదృష్టం గా భావిస్తున్నామన్నారు. లత హాస్పిటల్ వైద్యులు, వైద్య సి బ్బంది, రోగులతో ఆత్మీయంగా మాట్లాడే తీరుతోనే, సగం రో గం నయమవుతుందంటే అతి శయోక్తి కాదన్నారు. అంతటి మహోన్నత వ్యక్తిత్వం, సామా జిక సేవా దృక్పథం కలిగిన, డా క్టర్ రాజ్ కుమార్ ను సన్మానిం చుకునే అవకాశం,రావడం కూ డా అదృష్టంగా భావిస్తున్నామ ని, నిర్వాహకులు పేర్కొనడం విశేషం.

## క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపిన కరణం బలరామ్, వెంకటేష్‌లు



**చీరాల, డిసెంబర్ 24, పెన్ పవర్**

క్రిస్మస్ సందర్భంగా, చీరాల మాజీ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా, రెండు తెలుగు రాష్ట్రాల, చీరాల నియోజక వర్గ క్రైస్తవ సోదర, సోదరీ మ ణులు అందరికీ కరణం బలరా మ్, వెంకటేష్ బాబు తో కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా, మానవా ళికి క్రీస్తు అందించిన మహోన్న త సందేశాలని, కరణం బలరా మ కృష్ణ మూర్తి పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్య పథం వైపు నడిపించేలా, ఏసు క్రీస్తు మార్గ నిర్దేశనం చేశారన్నా రు. దుర్మార్గం నుంచి సన్మార్గాని కి, అమానుషత్వం నుంచి మా నవత్వానికి, చెడు నుంచి మం చికి, దురాశ నుంచి దాతృత్వ త్యాగాలకు, జీసస్ బాటలు వేశారని తెలిపారు. క్రీస్తు బోధ నలు మనుషులందరినీ ఎప్ప టికీ సన్మార్గంలో నడిపిస్తాయ ని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు పేర్కొన్నారు.

## క్రిస్మస్ వెలుగులతో నిండిన చీరాల బేర్ పేట సెయింట్ ల్యూక్స్ లూథరన్ చర్చ్

### అత్యంత శోభాయమానంగా విద్యుత్ దీపాలంకరణ

### భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న క్రిష్టమస్ పర్వదిన వేడుకలు




**చీరాల, డిసెంబర్ 24,పెన్ పవర్**

దశాబ్దాలుగా చరిత్ర కలిగి, ప్రతి ఏడాది క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొ ని, అత్యంత ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు నిర్వహిం చే, చీరాల బేర్ పేట సెయింట్ ల్యూక్స్ లూథరన్ చర్చ్ ను విద్యుత్ దీపాలంకరణలతో, అత్యంత శోభాయామానంగా, తీర్చిదిద్దారు. క్రిస్మస్ పర్వదినా న్ని పురస్కరించుకొని,చర్చిలో ప్రతిరోజు జరిగే ప్రత్యేక ప్రార్థన లలో,పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు, అ త్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొంటు న్నారు. బేర్ హాస్పటల్ ప్రాంగ ణమంతా, క్రిస్మస్ సంబరాలలో మునిగిపోయింది. ప్రత్యేక ప్రా ర్థనలలో చీరాల, పరిసర ప్రాం తాల క్రైస్తవ సోదర, సోదరీ మణులు పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు.

## యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 24**



బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్య దర్శి కలకోట కిషోర్ రెడ్డి, టిడిపి నాయకులు యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి అని బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పిట్టలవాని పాలెం మండలం కోమలి గ్రామం తెలుగు దేశం పార్టీ నాయకులు కలకోట కిషోర్ రెడ్డి తెలిపారు ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు ఒక ప్రశాంతమైన సమాజాన్ని ఆకాంక్షిస్తూ ఒక ధార్మిక మార్గాన్ని ప్రజలకు సూచించారన్నారు. ఎదుటివారు హాని కలిగించిన వ్యక్తిని క్షమించాలని దైవాన్ని కోరిన గొప్ప మహనీయులని ఆయన అన్నారు. మనుషులందరూ ఒక సహోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. మనదేశంలో విభిన్న మతాలు, కులాలు ఉన్నప్పటికి మనందరం ఒక్కటిగా ఉన్నామన్నారు. యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆర్థికంగా సామా జికంగా వెనుకబడిన కులాలు ఈ క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ, ఆదరి స్తున్నారని ఆయన అన్నారు. క్రైస్తవ సోదరులు శాంతికాముకులు అని, ఈ పండుగను అందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని తెలిపారు. ప్రపంచంలోనే ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తోటి మానవులను ఆదరించాలని, ప్రతి వ్యక్తిలో దేవుడిని చూసి ఒకరిని ఒకరు సహకరించుకోవాలని అందరికీ దేవుని ఆశీర్వా దాలు కలగజేయాలని కోరుతూ,క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు...





**సింగరాయకొండ, పెన్ పవర్ డిసెంబర్ 24**

హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన లో, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కుమెరుగైన వైద్య సేవలు అందించడంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రతేక శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది అని ప్రకాశం జిల్లా డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ ప్రివెన్షన్ ఆఫ్ హెచ్ఐవి ఎయిడ్స్ (దిష) క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం సింగరాయకొండ మండలం లోని మదర్ లాండ్ సొసైటీ టీ ఐ ప్రధాన కార్యాలయం లో ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రకాశం జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన కొరకు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఇలాంటి ఔట్ ఈజ్ వర్కర్స్ ఏఎన్ఎం ఎం అండ్ ఈ లకు మదర్ ల్యాండ్ టి ఐ కందుకూరు ,టంగుటూరు, సింగరాయకొండ, ఉలవపాడు, జరుగుమల్లి ,గుడ్లూరు మండలాలలో ఉన్నటువంటి పి ఎల్ హెచ్ ఐ వి పేషెంట్లకు న్యూట్రిషన్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మదర్ ల్యాండ్ సొసైటీ సంస్థ అధ్యక్షులు టి రంగారావు మాట్లాడుతూ మనం పని చేసిన ప్రాంతాల్లో కొత్తగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సంఖ్య పెరగకుండా చూడాలి వ్యాధి వ్యాప్తి చెందకుండా చూడాలి అంటే విచ్చలవిడిగా శృంగారం చేయడం వల్ల కలుగు నష్టాలు మరియు మన ప్రాంతంలో ఎంతమంది హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు ఉన్నారు వారు సక్రమంగా ప్రభుత్వం వారు అందించే మందులు వాడుకుంటున్నారా లేదా లేక ఎవరైనా మధ్యలో ఆపేస్తున్నారా అనే విషయాలు కులంకషంగా మన దగ్గర పూర్తి వివరాలుతో ఉన్నట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచి వారి వద్దకు వెళ్లి తిరిగి మందులు ప్రారంభించే విధంగా మనం చూసుకోవడం మందులు ఆపేస్తే మధ్యలో వారు కలిగే ప్రాణహాని గురించి తెలియజేయడం జిల్లా వారికి మనం ఎప్పటికప్పుడు వారిని పర్యవేక్షిస్తూ వారికి మెరుగైన సేవలు అందించినట్లయితే కొత్తగా హెచ్ఐవి ఎయిడ్స్ కేసులు నమోదు కాకుండా ఉంటాయని తెలియజేయడం జరిగింది.అంతేకాకుండా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉన్న చట్టాలపై క్షేత్రస్థాయి వరకు అవగాహన తీసుకెళ్లాలని వారికి ప్రభుత్వం నుండి అందే వివిధ పథకాల గురించి వారికి తెలియజేసి మరియు పెన్షన్ల గురించి తెలియజేయడం జరిగింది వారికి ప్రభుత్వం నుండి అందే వివిధ రకాల పథకాల గురించి చెప్పడం జరిగింది. ఆ పథకాల చేరువై విధంగా చూడాలని వివిధ పథకాలు మరియు చేరువయ్యే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. మదర్ ల్యాండ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ఒక మంచి లక్ష్యంతో చిత్తశుద్ధితో క్షేత్రస్థాయిలో బాధితులకు మనం పని చేస్తున్నామనే ఒక మంచి ఉద్దేశంతో పని చేసినట్లయితే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలించడం అసాధ్యమైన విషయం కాదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న కొంతమంది వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార నిత్యవసర సరుకులు మదర్ ల్యాండ్ సొసైటీ సంస్థ సెమీ క్రిస్మస్ సందర్భంగా దేవి శ్రీ ఫుడ్స్ సహాయ సహకారాలతో బియ్యం, కంది పప్పు, వేరు శెనగ పప్పు, బెల్లం, సేమియా, గోధుమ పిండి, రాగి పిండి,ఆయిల్ పౌస్ట్ కా ఆహారం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఇందులో భాగంగా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ మాట్లాడుతూ వారికి పౌష్టికాహార నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అవుట్రిచ్ వర్కర్ల ప్రతి మండలం తిరిగి పౌష్టికాహారం కలెక్ట్ చేసి వాటిని కిడ్స్ రూపంలో తయారుచేసి హెచ్ఐవి ఎయిడ్స్ పేషెంట్లకు అందించడం జరిగినది తథనంతరం సిబ్బందితో కలిసి సెమీ క్రిస్మస్ మరియు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోనపు రెడ్డి సుబ్బారావు, ఎస్.కె మున్న, మదర్ ల్యాండ్ సొసైటీ టీఐ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కిరణ్ , ప్రోగ్రాం మేనేజర్ ఆర్ శ్రీనివాసరావు , ఏఎన్ఎం సుజాత, నాగమణి, ఏ సుభాషిని, టి సుభాషిని, వెంకట్రావు, సునీత, లావణ్య, పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర, సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

-ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 24**

ఒంగోలు నియోజకవర్గం పరిధిలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఏసుక్రీస్తు జన్మదినోత్సవంగా జరుపుకుంటారని యేసుక్రీస్తు అంటేనే ప్రేమ, కరుణ , దయ అనే మూడు సూక్తులకు ప్రతిరూపమని అటువంటి క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించి మంచి మార్గంలో నడచుకోవాలని జనార్ధన్ సూచించారు. ప్రేమతో కూడిన జీవన మార్గాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నతమైన వ్యక్తి ఏసుక్రీస్తు అని క్రైస్తవ సోదరులందరూ సుఖసంతోషాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలన్నారు.

## పారిశుధ్య విభాగం డివిజన్ 2 కార్యాలయంలో క్రిస్మస్ కేక్ కట్ చేసిన కార్మిక సంఘ నాయకుడు అక్కులయ్య

### క్రిస్మస్ పండుగా శుభాకాంక్షలు తెలిపిన శానిటేషన్ అధికారులు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి 24**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక గాంధీ పార్కులో ఉన్న డివిజన్ 2 శానీటేషన్ కార్యాలయం వద్ద శానిటేషన్ మేస్త్రి బైరా సతీష్ ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేకును పారిశుధ్య కార్మికుల సమక్షంలో కార్మిక సంఘా నాయకుడు అక్కులయ్య శానిటేషన్ మేస్త్రిలతో కలిసి కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం క్రిస్మస్ కేకు ను పారిశుద్ధ కార్మికులకు పంచిపెట్టారు , కరుణామయుడైన యేసు ప్రభు కృప దయ ప్రేమ అందరి పట్ల కలగాలని పవిత్ర క్రిస్మస్ పండుగను ఇంటిల్లిపాది జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి జీసస్ ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని శానిటేషన్ మేస్త్రులు రాజ్ కుమార్,ఎస్ ఎమ్ ఉమర్,బాలాజి,కోటేశ్వరరావు, నారాయణ,చంద్ర,రమేష్ రాజేష్ , హర్షద్ , పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్సిటి ఖోఖో జట్టుకు ఎంపికైన చీరాల సెయింట్ ఆన్స్ విద్యార్థి



**చీరాల, డిసెంబర్ 24, పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థి ఎం టెక్ విద్యార్థి టి. ఎస్. శ్రీనివాస్, జె.యన్.టి.యు కాకినాడ తరపున, ఇంటర్ యూనివర్సి టి పోటీలలో పాల్గొనే, ఖో ఖో జట్టు కు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రా వు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు లు సంయుక్తంగా తెలిపారు. ఇటీవల విజయవా డలో, జె.యన్.టి.యు కాకినా డ వారు నిర్వహించిన యూ నివర్సిటి ఖోఖో జట్టు ఎంపికల లో, కశాశాల యం.టెక్ విద్యా ర్థి టి.యస్. శ్రీనివాస్ యూని వర్సిటి జట్టుకు ఎంపికైనట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటి, తమిళ నాడు లో జరుగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటి ఖో ఖో పోటీలలో, జె.యన్.టి. యు కాకినాడ తరుపున టి. యస్. శ్రీనివాస్ పాల్గొంటున్న ట్లు, కళాశాల వ్యాయామ ఉ పాధ్యాయులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు.ఈ సందర్భం గా జరిగిన అభినందన సభలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సి టి ఖో ఖో పోటీలలో టి.యస్ శ్రీనివాస్ జట్టు గెలుపొందాల ని, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు ఆకాంక్షించారు.

## కీర్తనలతో మార్మోగిన క్రైస్తవ ప్రార్థనా మందిరాలు

క్రైస్తవ భక్తులతో నిండి కళకళలాడిన చర్చిలు.

ఏసుప్రభువు జీవిత విశేషాలను, ఆయన ఆశయాలను ప్రబోధించిన ఫాదర్లు, క్రైస్తవ మత పెద్దలు.

సామూహిక కీర్తనలతో మార్మోగిన ప్రార్థన మందిరాలు

ఏసుప్రభువు జన్మించిన పూరిపాకను అందంగా అలంకరించిన నిర్వాహకులు.

పూరిపాక లోని ఘట్టాలను చూసి తరించిన క్రైస్తవ భక్తులు.






**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 24**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని చర్చిలు మంగళవారం రాత్రి భక్తులతో నిండి సామూహిక కీర్తనలతో మార్మోగాయి . క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 24వ తేదీ సాయంత్రం నుంచి క్రైస్తవ భక్తులు ప్రధాన మందిరాలకు చేరుకున్నారు. కొమరోలు లోని ఆర్.సి.యం మందిరానికి, గోపానిపల్లి, ఎడమ కళ్ళు రాజుపాలెం రెడ్డి చర్ల తాటిచెర్ల నల్లగుంట్ల, అల్లినగరం లోని మందిరాలకు భక్తులు పోటెత్తారు .దీనితో చర్చిల ప్రాంగణాలు భక్తులతో నిండి కళకళలాడాయి .ప్రార్ధ మందిరాలలో క్రైస్తవ మత పెద్దలు ఫాదర్లు ఏసుప్రభు జీవిత చరిత్ర నివారిస్తూ ఆయన ఆశయాలను, చూపిన బాటను , ఏసుప్రభువు శిలువ కాబడిన ఘట్టాలను వివరించారు. ఆ సందర్భంగా యేసు ప్రభువు ప్రబోధించిన అమ్మలారా అయ్యలారా. .నాకోసం ఏడవకండి. ..మీ కోసం, మీ బిడ్డల కోసం ఏడవండి ...అనే విషాదంతో నిండిన మాటలను గుర్తు చేస్తూ ఏసుప్రభు గొప్పతనాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ ఏసుప్రభువు ఆశయ సాధనకు కృషి చేయాలని ,ప్రేమ, దయ, కరుణ ,పరోపకారం ,సమాజసేవ, తల్లిదండ్రుల సేవ ,పెద్దలను గౌరవించడం తదితర సద్గుణాలను అలవర్చుకోవాలని ప్రబోధించారు.

మత పెద్దలు అర్ధరాత్రి చర్చిగంటలను రోగించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలు ,బాలికలు సామూహికంగా పాడిన కీర్తనలు చర్చిలను మార్మోగించాయి. మంగళవారం రాత్రి అంతా చర్చిలలోనే ప్రార్థనలు, కీర్తనలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో గడిపారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పలువురు క్రైస్తవేతరులు ప్రజా ప్రతినిధులు విద్యావేత్తలు జర్నలిస్టులు తదితరులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## సోషల్ మీడియా సభ్యులకు చీరలు పంపిణీ



**కొనకనమిట్ల పెన్ పవర్ డిసెంబర్ 24**

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల సోషల్ మీడియా సభ్యులకు మంగళవారం ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాజీ సీఎం జన్మదినంతో పాటు క్రిస్మస్ జనవరి సంక్రాంతి పండుగల సందర్భంగా వీటిని అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైకాపా కార్యకర్తలకు ,సోషల్ మీడియా సభ్యులకు నాయకులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ,సోషల్ మీడియా మండల కన్వీనర్ కోండ్రు వెంకటేశ్వర్లు,జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి,కో కన్వీనర్ బ్రహ్మారెడ్డి,టంగుటూరి వెంకటరావు,కోలా అనిల్,మార్కు,సొంగ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లల చెరువు క్రైస్తవ సోదరలకు క్రిస్మస్ శుభాకంక్షలు సత్తి రెడ్డి

**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 24**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు, పుల్లల చెరువు మండల ప్రజలకు శుభాకాంక్షలు.త్యాగం, ప్రేమ, కరుణకు చిహ్నం క్రిస్మస్ పండుగ. మానవాళి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు యేసుక్రీస్తు.ఆయన బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయి. శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం నేటికీ అందరికీ ఆచరించుచూ ముందుకు సాగాలని ఆయన అన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అన్న యేసు క్రీస్తు మాటలు గుర్తు చేసుకుంటూ... సర్వ మానవాళికి మేలు కలగాలని ఈ క్రిస్మస్ సందర్భంగా యేసు ప్రభునువు ప్రార్థిద్దాం.



## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి -దొనకొండ ఎస్సై






**దొనకొండలో డిసెంబర్ 24 పెన్ పవర్**

కూడా మండల కేంద్రంలో ఎస్సై కే విజయ్ కుమార్ ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులను హెల్మెట్ లేని వారిపై పెనాల్టీలు రాస్తూ అనుమతి పత్రాలు లేని వాటిని వాహనాలు సీజ్ చేయడమైనది. ప్రకాశం జిల్ల దొనకొండలో ఎస్సై కే విజయ్ కుమార్ భారీగా వాహనదారులను అనుమతి పత్రాలు లేకుండా త్రిబుల్ డ్రైవింగ్ హెల్మెట్ లేని వారిపై రోడ్డు సేఫ్టీ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేని వారిపై పెనాల్టీలు రాస్తూ ప్రతి ఒక్కరు సేఫ్గా మీ ప్రయాణం సాగాలని ఉద్దేశంతో రాష్ట్ర హైకోర్టు సిఫారసుల మేరకు వాహనదారులకు ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల వారిపై పెనాల్టీలో విధిస్తామని వాహన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ డ్రంకన్ డ్రైవ్ లేకుండా ప్రతి ఒక్కరు సేఫ్గా ఇండ్లకు చేరాలన్న ఉద్దేశంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేనిపక్షమున వారికి పెనాల్టీలు రాస్తామని పలు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కే విజయ్ కుమార్, రాజారావు, నాయక్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 24

కరుణామయుడు, లోక రక్షకుడు ఏసుప్రభువు జన్మించిన పర్వదినం క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులందరికీ బొజ్జల క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, దయ, ప్రేమ, ధర్మం, న్యాయం, అహింస, పరోపకారం వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని, క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని బొజ్జల పిలుపునిచ్చారు. క్రిస్టియన్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతీస్తుందని, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, నారా లోకేష్ పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ ఏసుప్రభు కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డుపై అడ్డంగా పడుకొని తాగుబోతు హల్చల్!



పలమనేరు డిసెంబరు 24,(పెన్ పవర్)

పీకల దాకా ఫుల్లుగా తాగి పట్టణంలోని రోడ్డుపై అడ్డంగా పడుకొని తాగుబోతు హల్చల్ చేసాడు. స్థానికులు ఎంత చెప్పినా వినకుండా నానా హైరానా చేసిన సంఘటన మంగళవారం పట్టణంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలు.. మంగళవారం ఎద్దుల సంతవీధిలో ఓ వీర తాగుబోతు రోడ్డుపై పడుకొని వచ్చే పోయే వాహనాలు రాకకు తీవ్రమైన విఘాతం కలిగించాడు.స్థానికులు తాగుబోతుకు ఎంత చెప్పినా వినకుండా, ఒకానొక సమయంలో ఇరువురు మధ్య తోపులాట కూడా జరిగింది.దీంతో రోడ్డుపై వాహనాలు కదలకుండా పోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. చివరకు పలువురు కలుగచేసుకొని తాగుబోతును ప్రక్కకు తీసుకుని పోవడంతో ట్రాఫిక్ సమస్య తీరింది.ఇటువంటి సంఘటనలు ఈమధ్య పలుచోట్ల జరుగుతూనే ఉన్నాయని,వీటిని అధికారులు కట్టడి చేయాలని పలువురు కోరారు.

# క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. చెంచు రత్నం యాదవ్

శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 24

కరుణామయుడు, లోక రక్షకుడు ఏసుప్రభువు జన్మించిన పర్వదినం క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రజలందరూ, శ్రీ కాళహస్తి నియోజకవర్గ ప్రజలు, అధికారులు సుఖ సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని శ్రీ కాళహస్తి డివిజన్ ఎపిఎన్జిఓఓ అధ్యక్షుడు చెంచు రత్నం యాదవ్ ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులందరికీ చెంచు రత్నం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, దయ, ప్రేమ, ధర్మం, న్యాయం, అహింస, పరోపకారం వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని, క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని చెంచు రత్నం పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, నారా లోకేష్ పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ ఏసుప్రభు కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు చెంచురత్నం తెలిపారు.



# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో సమస్యలను పరిష్కరించాలి సిపిఎం

కావలి పెన్ పవర్ డిసెంబర్ 24

కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి ఏవో సుమతి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పెంచలయ్య, కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రధానమైన ఈ ఆసుపత్రి కి పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ప్రతిరోజు వందలాది మంది వైద్యం కొరకు వస్తుంటారని యాక్సిడెంట్ కేసులు కూడా వస్తుంటాయని ప్రధానమైన ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం రోగులకు అందడం లేదని, పెరాల్సిస్ కేసులు, గర్భిణీ స్త్రీలు తోపాటు చిన్నచిన్న కేసులను కూడా పరికరాలు లేవని నెల్లూరు పంపుతున్నారని అందువలన పేదలు డబ్బులు లేక అనేక



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం మాత్రం మంచి వైద్యాన్ని అందిస్తున్నామని చెబుతున్నదని అది ఆచరణలో జరగడం లేదని అంతేకాకుండా ఆసుపత్రి ఆవరణంలో రోడ్డు కూడా సక్రమంగా లేక గుంటలు పడి మట్టి రోడ్డుల మారిందని దీనివలన రోగులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరిసరాలు కూడా సక్రమంగా లేదని డ్రైనేజీ సమస్య కూడా ఉన్నదని ముఖ్యంగా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ఆసుపత్రి అని తెలియజేసే నేమ్ బోర్డ్ కూడా లేదని దీనివలన ఆసుపత్రిని గమనించలేక పలు ఇబ్బందులు పడుతున్నారని ఇది చాలా విచారకరమైన విషయం అని ఇప్పటికైనా ప్రభుత్వం సరైన వైద్యం అందించాలని ఆస్పత్రిలో నెలకొని ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ శనివారం కొండబిట్రగుంటకు ప్రత్యేక బస్సు సౌకర్యం



కావలి పెన్ పవర్ డిసెంబర్ 24

ఇకపై ప్రతీ శనివారం బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామీ దర్శనం కొరకు వెళ్లు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు నడుపనున్నట్లు ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు . ఎపియస్ ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మరియు కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశం మేరకు ఈ సర్వీసును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బస్సు ప్రతీ శనివారం ఉదయం 9 గంటలకు కావలి నుండి బయలుదేరుతుందని, సాయంత్రం 4 గంటలకు కొండబిట్రగుంట నుండి తిరిగివస్తుందని, భక్తుల చిరకాల కోరిక మేరకు ప్రారంభించిన ఈ బస్సు సౌకర్యాన్ని భక్తులు, ప్రయాణికులు ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# గుప్త నిధుల ముఠా అరెస్టు





మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 24

నల్లములలో గుప్తనిధులు ఉంటాయని పెట్టుబడి పెడితే 10 రెట్లు ఇస్తామని చెప్పడంతో అత్యాశతో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి గుప్త నిధుల ముఠాకు 6 లక్షల రూపాయలు ఇచ్చి మోసపోయిన ఘటన ప్రకాశం జిల్లా మార్కాపురం లో జరిగింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో గుప్త నిధుల కోసం గాలిస్తున్న గ్యాంగ్ లోని ఆరు మందిని పోలీసులు అరెస్ట్ చేయగా మరొకరు పరార్ లో ఉన్నట్లు మీడియా సమావేశంలో డిఎస్పి నాగరాజు తెలిపారు.కేవలం 13 గంటల్లో పోలీసులు కేసును ఛేదించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో గుప్త నిధులు ఉన్నాయంటూ చెప్పిన వ్యక్తుల మాటలు నమ్మి మోసపోకుండా, అప్రమత్తంగా మెలిగి అటువంటి సమాచారాన్ని పోలీసులకు తెలపాలన్నారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని ఎస్పి దామోదర్ అభినందనలు తెలియజేసినట్లు డిఎస్పి వెల్లడించారు.ఈ మీడియా సమావేశంలో సీఐ సుబ్బారావు, వన్ టౌన్, టూ టౌన్ ఎస్సైలు పాల్గొన్నారు.

# కీర్తనలతో మార్మోగిన క్రైస్తవ ప్రార్థనా మందిరాలు

క్రైస్తవ భక్తులతో నిండి కళకళలాడిన చర్చిలు.

ఏసుప్రభువు జీవిత విశేషాలను, ఆయన ఆశయాలను ప్రబోధించిన ఫాదర్లు, క్రైస్తవ మత పెద్దలు.

సామూహిక కీర్తనలతో మార్మోగిన ప్రార్థన మందిరాలు

ఏసుప్రభువు జన్మించిన పూరిపాకను అందంగా అలంకరించిన నిర్వాహకులు.

పూరిపాక లోని ఘట్టాలను చూసి తరించిన క్రైస్తవ భక్తులు.






కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 24

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని చర్చిలు మంగళవారం రాత్రి భక్తులతో నిండి సామూహిక కీర్తనలతో మార్మోగాయి . క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 24వ తేదీ సాయంత్రం నుంచి క్రైస్తవ భక్తులు ప్రధాన మందిరాలకు చేరుకున్నారు. కొమరోలు లోని ఆర్.సి.యం మందిరానికి, గోపానిపల్లి, ఎడమ కళ్ళు రాజుపాలెం రెడ్డి చర్ల తాటిచెర్ల నల్లగుంట్ల, అల్లినగరం లోని మందిరాలకు భక్తులు పోటెత్తారు .దీనితో చర్చిల ప్రాంగణాలు భక్తులతో నిండి కళకళలాడాయి .ప్రార్ధ మందిరాలలో క్రైస్తవ మత పెద్దలు ఫాదర్లు ఏసుప్రభు జీవిత చరిత్ర నివారిస్తూ ఆయన ఆశయాలను, చూపిన బాటను , ఏసుప్రభువు శిలువ కాబడిన ఘట్టాలను వివరించారు. ఆ సందర్భంగా యేసు ప్రభువు ప్రబోధించిన అమ్మలారా అయ్యలారా. .నాకోసం ఏడవకండి. ..మీ కోసం, మీ బిడ్డల కోసం ఏడవండి ...అనే విషాదంతో నిండిన మాటలను గుర్తు చేస్తూ ఏసుప్రభు గొప్పతనాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ ఏసుప్రభువు ఆశయ సాధనకు కృషి చేయాలని ,ప్రేమ, దయ, కరుణ ,పరోపకారం ,సమాజసేవ, తల్లిదండ్రుల సేవ ,పెద్దలను గౌరవించడం తదితర సద్గుణాలను అలవర్చుకోవాలని ప్రబోధించారు.

మత పెద్దలు అర్ధరాత్రి చర్చిగంటలను రోగించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలు ,బాలికలు సామూహికంగా పాడిన కీర్తనలు చర్చిలను మార్మోగించాయి. మంగళవారం రాత్రి అంతా చర్చిలలోనే ప్రార్థనలు, కీర్తనలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో గడిపారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పలువురు క్రైస్తవేతరులు ప్రజా ప్రతినిధులు విద్యావేత్తలు జర్నలిస్టులు తదితరులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కంది, మిరప, వరిగ పంటలను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు




మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 24

మార్కాపురం మండలంలోని కొండేపల్లి, రామచంద్రాపురం గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు ఇందులో భాగంగా కంది, మిరప, వరిగ పంటలను పరిశీలించి, వాటిలో ప్రస్తుతం చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకువివరించారుతదనంతరం కొండేపల్లి, రామచంద్రాపురం గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ యందు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా మినుము, మిరప, మొక్కజొన్న, జొన్న, శనగ, వరి పంటలకు తుదిగడువును డిసెంబర్ 31 వ తారీకు వరకు పొడగించడం జరిగిందని, కావున పంటలు వేసి ఇంకా బీమా చెల్లించని రైతులు ఉంటే మీ సేవ సెంటర్ల ద్వారా, లేదా సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని చేసుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం, కొండేపల్లి గ్రామాల వీ.ఏ.ఏ లు ఖైరున్, హైమావతి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి -దొనకొండ ఎస్సై



దొనకొండలో డిసెంబర్ 24 పెన్ పవర్

కూడా మండల కేంద్రంలో ఎస్సై కే విజయ్ కుమార్ ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులను హెల్మెట్ లేని వారిపై పెనాల్టీలు రాస్తూ అనుమతి పత్రాలు లేని వాటిని వాహనాలు సీజ్ చేయడమైనది. ప్రకాశం జిల్ల దొనకొండలో ఎస్సై కే విజయ్ కుమార్ భారీగా వాహనదారులను అనుమతి పత్రాలు లేకుండా త్రిబుల్ డ్రైవింగ్ హెల్మెట్ లేని వారిపై రోడ్డు సేఫ్టీ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేని వారిపై పెనాల్టీలు రాస్తూ ప్రతి ఒక్కరు సేఫ్గా మీ ప్రయాణం సాగాలని ఉద్దేశంతో రాష్ట్ర హైకోర్టు సిఫారసుల మేరకు వాహనదారులకు ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని తెలియజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల వారిపై పెనాల్టీలో విధిస్తామని వాహన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ డ్రంకన్ డ్రైవ్ లేకుండా ప్రతి ఒక్కరు సేఫ్గా ఇండ్లకు చేరాలన్న ఉద్దేశంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేనిపక్షమున వారికి పెనాల్టీలు రాస్తామని పలు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కే విజయ్ కుమార్, రాజారావు, నాయక్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సభ్యులకు చీరలు పంపిణీ

కొనకనమిట్ల పెన్ పవర్ డిసెంబర్ 24

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల సోషల్ మీడియా సభ్యులకు మంగళవారం ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాజీ సీఎం జన్మదినంతో పాటు క్రిస్మస్ జనవరి సంక్రాంతి పండుగల సందర్భంగా వీటిని అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వైకాపా కార్యకర్తలకు ,సోషల్ మీడియా సభ్యులకు నాయకులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ,సోషల్ మీడియా మండల కన్వీనర్ కోండ్రు వెంకటేశ్వర్లు,జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి,కో కన్వీనర్ బ్రహ్మారెడ్డి,టంగుటూరి వెంకటరావు,కోలా అనిల్,మార్కు,సొంగ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

